

# కొత్త గులాబీలు

- కిన్నెరస్వామి కవితా ప్రసాద్.

"ఆత్రమంతా నీకై ఎదురు చూపులో వాగైనట్టు
నీవురాని జాడలు నీకై నిరీక్షణలో విసిగి వేసారి
నట్టు..."

జీవితంలో భరించలేనటువంటి శిక్షలలో కొన్ని – కావలసిన వాళ్ళకోసం ఎదురుచూపులు. కా...వ... ల... సి... న... వాళ్ళు. నాకు కావల సింది 'ఆమే'నా... అవును 'ఆమే'! ఆమెకోసం ఏం కోల్పోయినా, ఆ కోల్పోయినవి విలువ లేనివే అనిపించింది ఆమె ముందు. అందుకే సంతోషం.

కాలేజీ వాతావరణం అంతా రణగొణగా వుంది. అయినా

"నీవు లేని నా నిశ్శబ్దంలో
ఈ శబ్దాలన్నీ నీ ఆలోచలై ఊరేగుతాయి –
నీవు రాని ఈ నైరాశ్యంలో
నీవొదిలి ఊపిరి తరంగాలే ప్రాణవాయువులవు
తాయి..."

"అన్నిటికీ ఆలస్యం 'నీరాక'
లేనిపక్షంలో నేనే 'లేనిక!'

ప్రేమ సాంద్రత ఎంత గట్టిదీ! ఉవ్వెత్తున కీద్చు కుపోతుంది. అంతలోనే అగాధాల 'గాధ'లలోకి విసిరేస్తుంది. సఫలమయ్యిందా పూలపల్లకీలు... విఫలమయ్యిందా పాడి పాన్పులు...

ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది నా ఆలోచన లకి... నేను ఎటువైపు ప్రయాణం చేస్తున్నానో అర్థం కాలేదు. నా ప్రస్తుత ఆలోచనలు, నా భవిష్యత్ నన్నే ఒడ్డుకు చేరుస్తాయో అసలు అర్థం కావడం లేదు. నా ఆలోచనల వాగులకి ఆనకట్టేశాడు శ్రీకాంత్ వస్తూనే...

"హాయ్ రవీ!..." అంటూ విష్ చేస్తూ... "ఎవరి గురించాలోచనలు... ఆమె గురించేనా..." అంటూ కళ్ళలోకి చూస్తూ అడిగాడు.

నేను నవ్వాను. నేను ఏం మాట్లాడదామను కున్నానో... ఇంతలో అతడి వెనుకగా 'ఆమె' వచ్చేసింది. ఇంత హఠాత్తుగా నేను ప్రిపేర్ కాకుండా జరిగే సంఘటనలకి నా గుండె జారి పోతుంది. ఆమెకు నేను ఎలా కనిపిస్తానో అన్నది నా భయం. ఆమెను దూరం నుండి చూస్తే ఒకసారి తల దువ్వుకుని, ప్యాంట్ జేబులలో చేతులుంచుకుని నిల్చోవడమో.. లేక మరేదైనా చక్కటి పొజిషన్‌లో అందంగా కనిపించడాన్కో ప్రయత్నిస్తాను.

"హాయ్ శ్రీకాంత్! ఎలా వుంది Exam preparation..." అంటూ శ్రీకాంత్‌తో నా ఎదురుగా, నా సమక్షంలో, నాకేసి, నన్ను పట్టిం చుకోకుండా మాట్లాడుతోంది. శ్రీకాంత్ ఏదో బదులిస్తున్నాడు. అయినా ఆ మాటలేవీ నా చెవిన పడడం లేదు. నన్నూ అడుగుతుందా 'మీరు ఎలా prepare అవుతున్నారని? 'నేనేం చెప్పాలి?' 'బాగా చదువుతున్నానని' పెద్దపెద్ద కళ్ళు చేసుకుని చెప్పనా! 'ఏదో ఫరవాలేదు' అని నెగ్లిజక్ట్ మూమెంట్ ఇవ్వనా... అని రకరకాల ఆలోచనలలో ఊరేగు తుండగానే ఆమె వెళ్ళిపోయింది అతడి వద్ద శెలవు తీసుకుని. అప్పటికి కానీ నేను ఈ లోకంలోకి



రాలేదు. అతడు నాకేసి తిరిగాడు.

"చూశావా రవీ నీ దగ్గర పందెం కాసిన రెండు నెలలలో ఆమెను నా దగ్గరకు వచ్చి తనంతట తానే ముందు విష్ చేసేలా తయారుచేశాను. మన ఈ డిగ్రీ పూర్తి కావడంకోసం ఇంకా నాలుగు నెలల టైమ్ వుంది. నువ్వు కనీసం నీ కాంప్లెక్స్‌ల నుండి బయటకు వచ్చి ఆమెతో మాట్లాడనూ కూడా లేదు. ప్రత్యర్థివైనా చెబుతున్నాను 'ఆల్ ది బెస్ట్!' అంటూ వ్యంగ్యంగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.

నాకు కనీసం మాట్లాడ్డాన్కి కూడా సమయం ఇవ్వడు. అతడి ధోరణి అతడే. అసలు అతడి సుపీరియారిటీ కాంప్లెక్స్ నా మీద ఇన్ఫీరియారిటీగా



ప్రేరేపిస్తుందేమోనని నా భయం. అయినా నా వృత్తంలో నుండి నేను బయటకు రాలేకపోతున్నాను.

ఆమెతో మాట్లాడడాన్కే చాలా కష్టంగా వుంది. ఇక ఆమెలో నా మనసులో భావం ఎలా చెప్తాను?

ఇంతలో బెల్ మ్రోగింది. క్లాస్‌లోకి అడుగుపెట్టాను.

* * *

ఆ మర్నాడు...

మళ్లీ ఆమెకోసం ఎదురు చూపులు. నేను తొందరగా రావడం మానేస్తే ఆమెకోసం ఎదురు చూడక్కర్లేదు కదా! అనిపిస్తుంది. ఆమె లేనిది ఎందరున్నా ఎంత లోటు...

"లోటయితే ఉంది
లేటుగా నీవొస్తే
నీవు లేని నేనున్నా
నీవున్న మనసుంది..."

ఇంతలో కారిడార్‌లో ఆమె వస్తూ కనిపించింది. ఆమెకేసి తిరిగి ఆమె మోములోకి తొంగిచూశాను. ఆమె నాకేసి నవ్వీ నవ్వనట్టు చూసి క్లాసులోకి వెళ్ళిపోయింది. నిజంగా నవ్విందా, నవ్వినట్టు అనిపించిందా!...

"నవ్వినట్టు అనిపించే ఆమె మోము
ఆమె నవ్వకపోయినా, నేను
చూసినట్టు అనిపించే ఆ కనులు
నేను చూడకపోయినా, 'ఆమె'
కున్నది ఈ శక్తి నాలో తన
భావం రగిలించేది, కలిగించేది...
ఆఖరికి పలికించేది"

పలికిస్తుందా? నేను ఆమెతో మాట్లాడగలనా?

* * *

ఆ మర్నాడు... ఆదివారం...

సాయంత్రం సైకిలేసుకుని మార్కెట్ వైపు బయలుదేరాను. కొద్దిగా మబ్బు మబ్బుగా ఉంది. మార్కెట్ అంతా హడావుడిగా ఉంది. ఒక పూల దుకాణం దగ్గర ఆమె సంపెంగ పూలు కొంటోంది. అతికష్టం మీద ఒక క్రొత్త ఆలోచనతో స్పందనోద్వేగం లయతప్పతుంటే నేనూ పూల దుకాణంకేసి నడిచాను. ఆమె నను చూస్తూ కొంచెం పక్కకి తప్పకుని జరిగింది. ఆమెకేసి ఎంత అవుకుందామనుకున్నా చూడకుండా ఆగలేకపోయాను. నా చూపుల్నీ ఆమె ఓరకంట గమనించే వుంటుంది. అందమయిన గులాబీల గుంపులో నుండి ఒక గులాబీ తీసి కొట్టువాడి చేతిలో ఒక రూపాయి ఉంచాను.

తిరిగి అది ఆమెకిస్తూ "... ఇఫ్ యూ డోంట్ మైండ్..." అని ముందుకు చూచాను. ఆమె కొద్దిగా సంశయిస్తూనే – ఆమె వ్రేలికొనల – వలపుల తలపుల మలుపుల మధ్య నుండి అందుకుని అలసి బిగిసి ఎగిసిపడే వక్షోజాల మధ్య నదుముకుంది కృతజ్ఞతలు తెలుపుతూ "మీ అపురూపం ఎప్పుడూ కొత్తగానే ఉంటుంది. ఏంటి నాకిలా ఈ గులాబీ ఇవ్వడంలో ప్రత్యేకత?" కొంచెం నవ్వుతూ కన్నులు చిన్నవిగా చేసి క్యూరియాసిటీక్‌గా అడిగింది.

"చిరుగాలి గలగల... చిరునవ్వు నవ్వడి... చిరు చినుకు స్పందన... కూడా ఆమె మాటల అలల స్వరజడుల ముందు నిరాశపడిపోతాయేమో అనిపిస్తుంది" ఆమె మాటల తాలూకు పారవశ్యం అనుభవించకుండానే ఆమెకు సమాధానం చెప్పవలసి రావడం ఎంత దురదృష్టకరం.

"I mean... అదే ఈ అందమైన సాయంత్రం... గులాబీ... మీరు.. ఈ పువ్వుల కొట్టు.. మీకు.." నా తడబాటు చూసి మరింత నవ్వుకుందామె. "ఏంటండీ.. నేను మీకంత భయంకరంగా కనిపిస్తున్నానా ఏంటా తడబాటు..." ఆమె మాటలింకా పూర్తికాలేదు. ఇంతలో పూల కొట్టువాడు – "మీలాంటి అందమైన అమ్మాయిలని చూస్తే ఈ మగాళ్ళు మూగాళ్ళయిపోతారమ్మా..." అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్నాడు. అయ్యబాబోయ్ మబ్బు వర్షంగా మారేట్టుంది అనిపించింది. వాడ్ని చూడగానే 'రండి' అని ఆమెను తొందర చేశాను. ఆమె ముసిముసిగా నవ్వుతూనే నన్ననుసరించింది. ఆమె నవ్వు చూస్తూనే ఉండాలనిపించింది.

"మీరు నవ్వుతుంటే తెలుస్తుంది
మీరు నవ్వేది నవ్వు కాదని...
విచ్చుకున్న 'పువ్వ'ని."

"నా మీద కవితా! చాలా బాగుందండీ!"

"Thanks అండి మీకు నిజంగా బాగా నచ్చిందా?"

"అరె మీరు తడబడకుండానే మాట్లాడేస్తున్నారే.."

"అరె మీకు నేనంత చనువైపోయానా?"

* * *

మరో నాలుగు రోజుల భావాలు పంచుకో[illegible]ల అనంతరం... కాలేజీలో..

"అదేంటండీ అంత డల్‌గా ఉన్నారు?" నా

దగ్గరికి తనంతట తానే వచ్చి ప్రశ్నించేసరికి ఆనందమేసింది. అప్పుడు నేను బుంగమూతి పెట్టి

"లేకపోతే చూడండి –
మీరున్నపుడు దానిని గుర్తించలేదని కోపంతో పరుగులెట్టి మీరు లేనప్పుడు వెక్కిరిస్తూ నెమ్మదిగా అడుగులో అడుగులేస్తుందీ కాలం!"

"నిజంగా" ఆనందంగా నవ్వుతూ అడిగింది.

ఇంతలో దూరంగా శ్రీకాంత్ వస్తూ కనిపించాడు. వాడ్ని ఏడిపించాలని వాడ్ని చూసి చూడనట్టు ఆమె కేసి తిరిగి 'ఏమైనా చెప్పండి' అని ఉత్సుకతతో అడిగాను. ఆమె ఒక రెండు నిమిషాల మౌనం తరువాత నెమ్మదిగా తల ఒంచుకుని –

"ఏం చెప్పమంటారు – మీతో పరిచయం కాక ముందు అద్భుతాలే లేనట్టు – మీ ఈ చిన్న పరిచయంలో ప్రపంచమే, 'ఓ అందమైన సుందరాంగి'గా మారినట్టు అన్ని అందాలు ముసిరి ముప్పిరిగొంటున్నాయి. ఇక మీరే, మీ మనసే తరువాయి..." అనేసి తిరిగి చూడకుండా తల ఒంచుకుని వెళ్ళిపోతోంది. నా ఆనందం ఏపీ పురుషులు దాటి ఏపీ దేశాంతరాలు పోతుందో కొలుచుకోలేకపోతున్నాను. ఇపుడు చేయవలసిందొక్కటే – ఇప్పుడైనా చెప్పాలి... అందుకే ఇక ఆగలేక గట్టిగా అరిచాను "ఓ త్రిపురా..." అని. అందరిలో ఆ పెద్ద పిలుపు చాలు నా మనసులో చిన్న భావం ఆమె తెలుసుకోవడాన్కి. ఆమె నాకేసి నవ్వుతూ తిరిగి దూరంగా నిల్చుని వుంది. ఇంకా కాలేజి అంతా నా అరుపుకి స్థంభించిపోతూనే ఉంది. ఇంతకీ స్తంభించిపోనివాళ్ళం... నేనూ, త్రిపుర!

* * *

ఆరోజు రాత్రి పడుకోబోయే ముందు నా గురించి శ్రీకాంత్ గురించి రెండు విషయాలు డైరీలో రాసుకుని పడుకున్నాను. అవి రెండూ పూర్తి పారిడాక్సికల్. "స్నేహమనే బావిలో' పంచుకోవడమనే బాల్చీవేసి తోడుకుని తెచ్చుకున్నవుడు పుట్టిన అమృత జలమే – "ప్రేమ"

శ్రీకాంత్ గురించి .....

"పరవశించేవు ఓయి
పరుగులెడతావు.
పరుగులెడితే నీవు జారిపడతావు
తెరిచి ఉంచేవు హృదయం
పగిలిపొయ్యేను
పగిలిపొయ్యేను
ప్రాణముండే నా బ్రతుకు
కష్టమల్లె నడుచు..."

ఒక పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకోవడాన్కి పేపర్ ప్రజెంటేషన్ ఎంత ముఖ్యమో, జీవితంలో 'ప్రేమ' సఫలం కావడాన్కి 'మన' ప్రజెంటేషన్ కూడా అంతే ముఖ్యం... అదీ ఉన్నతంగా... వైవిధ్యభరితంగా...

# మీ పళ్ళు తళ తళ లాడాలంటే!

దంతాలు శుభ్రంగా ఉంచుకోవడం అవసరం. అందుకోసం మీరు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోండి.

* రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండి. ఉదయం ఒకసారి మరియు పడుకునేముందు బ్రష్ చేసి పడుకోండి.

* నాణ్యత కల్గిన కంపెనీల బ్రష్ మాత్రమే ఉపయోగించండి.

* దంతాలపై బ్రష్ చేయునప్పుడు బ్రష్‌ను పైన క్రింద త్రిప్పుతూ చేయండి.

* బ్రష్ చేసేటప్పుడు అన్ని దంతాలను శుభ్రపరచునట్లు చూడండి. అందుకు తగ్గ బ్రష్ ఎంపిక చేసుకోండి

* పళ్లను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచండి. ఏదైనా గట్టి పదార్థము తిన్నప్పుడు నీళ్లతో పుక్కిలించి శుభ్రంగా దంతాలను కడగండి.



* నిమ్మ తొక్కతో దంతాలపై రాయడం వలన దంతాలు నిగనిగ లాడతాయి.

* అతి చల్లని, అతివేడి పదార్థాలను తిన్నట్టయితే అది దంతాలకు హాని కలుగజేస్తుంది.

* పిల్లలకు బబుల్‌గమ్, చాక్లెట్ లాంటి పదార్థాలు ఎక్కువగా ఇవ్వకండి. దీనివల్ల దంతాలపై ఉండే ఎనామిల్ చెడిపోతుంది.

* ఎనామిల్ సంరక్షణకు కోసం మధ్య మధ్యలో దంతపరీక్షలు జరిపించుకోవడం తప్పనిసరి.

* పొగాకును వాడకం వలన దంతాలు పచ్చబడి రక్తస్రావం జరిగే వీలుంది. కావున పొగాకు అలవాటు మానేయాలి.

* దంతాల మధ్య ఏవైన తినుపదార్థాలు ఇరుక్కున్నప్పుడు వాటిని తీయడానికి గుండుసూదులు, పుల్లలు ఉపయోగించవద్దు.

* గాయాల బారినుంచి దంతాలను రక్షించండి.

* చెరకు దొరికే సమయంలో చెరకుగడలను తినండి. చెరకుగడలను నమలడం వలన దంతాలకు మంచి వ్యాయామం కలుగుతుంది. అలాగే ఫలాలు, కాయగూరలు తినడం వలన దంతాలకు మంచి ఆరోగ్యం చేకూరుతుంది.

* టూత్‌బ్రష్‌పై పేస్టును కొద్దిగానే ఉపయోగించండి.

* దంతాలు నొప్పిగా ఉన్నప్పుడు, అలాగే చల్లని పదార్థాలను దంతాలు తగలనీయనప్పుడు మెడిసన్‌కు సంబంధించిన టూత్‌పేస్ట్‌ను మాత్రమే ఉపయోగించండి.